

4-5 తేదీల్లో ఆన్‌లైన్‌లో మొబైల్ ఫోన్లు 'ఈ'వేలం

ప్రజాశక్తి - తిరుమల

శ్రీవారి ఆలయంతోపాటు ఇతర అనుబంధ ఆలయాలకు భక్తులు కానుకగా సమర్పించిన ఉపయోగించినవి / పాక్షికంగా దెబ్బతిన్న (73) లాట్ల మొబైల్ ఫోన్లను ఆగష్టు 4వ తేదీ నుండి 05వ తేదీ వరకు టిటిడిలో ఆన్ లైన్ ద్వారా ఈ వేలం (ఆన్ లైన్) వేయనున్నారు. ఆసక్తి కలిగిన బిడ్డర్లు ఈ కొనుగోలు పోర్టల్‌లో రిజిష్టర్ అయి వేలంలో పాల్గొనడానికి అర్హులు.

బర్డ్‌కు పూర్వవైభవం

టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు



ప్రజాశక్తి - తిరుపతి సిటి

గత కొంతకాలంగా బర్డ్ ఆస్పత్రి నిర్వీర్యం అయ్యిందని, తిరిగి పూర్వవైభవం తీసుకురావాలని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు వైద్యులకు సూచించారు. సర్జరీల వెయిటింగ్ సమయాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. తిరుపతి శ్రీ పద్మావతి గెస్ట్ హౌస్ లోని సమావేశ మందిరంలో బర్డ్ ట్రస్ట్ నిర్వహణపై బుధవారం టిటిడి ఈవో జె. శ్యామల రావుతో కలిసి టిటిడి ఛైర్మెన్ సమీక్షించారు. ఈ సందర్భంగా టిటిడి ఛైర్మెన్ మాట్లాడుతూ బర్డ్‌లో వైద్య సేవలకు గ్రామీణ ప్రాంతాల రైతులకు, నిరుపేదలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సర్జరీలకు వెయిటింగ్ సమయాన్ని తగ్గించేందుకు అవసరమైన మౌళిక సదుపాయాలు, వైద్యులు, సిబ్బంది, మందులు, పరికరాలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. మోకాలి మార్పిడి, తదితర శస్త్ర చికిత్సలకు ఉపయోగించే అవసరమైన విదేశీ పరికరాలను మరింత నాణ్యంగా ఉండే వాటిని ఎంపిక చేసుకుని భారతీయ ధరలకు అనుగుణంగా సేకరించాలని సూచించారు. టిటిడి ఈవో జె. శ్యామల రావు మాట్లాడుతూ శ్రీ పద్మావతీ చిన్న పిల్లల హృదయాలయంలో చిన్న పిల్లల హార్ట్ ఆపరేషన్లకు దాతలు విరాళం ఇచ్చే ఆపన్న హృదయ స్కీం ఉందని, అదే విధంగా బర్డ్ లోనూ పేద వర్గాల వారికి సర్జరీలు చేసేందుకు దాతల నుండి విరాళం సేకరించే అంశంపై టిటిడి జేఈవో, ఎఫ్.ఏ అండ్ సీఏవో, బర్డ్ డైరెక్టర్ సంయుక్తంగా నివేదిక తయారు చేయాలని సూచించారు. బర్డ్ ఆసుపత్రిని అందరికి అందుబాటులో ఉండేలా తయారు చేయాలన్నారు. అవసరమైన అధునాతన పరికరాలను నిబంధనల ప్రకారం కొనుగోలు చేయాలన్నారు. డైరెక్టర్ డాక్టర్ జి. జగదీశ్ మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలకు సర్జరీలను తక్షణం చేస్తున్నామని, జాయింట్ రీప్లేస్మెంట్ లకు ఏడాది సమయం పడుతోందని వివరించారు. బర్డ్ ఆసుపత్రి ప్రారంభం నుండి నేటి వరకు చేపట్టిన కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు, టి. జానకి దేవి, వర్చువల్ ద్వారా డాక్టర్ అదిత్ దేశాయ్, జేఈవో వీరబ్రహ్మం, ఎఫ్ఏ అండ్ సీఏవో ఓ. బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

స్విమ్స్‌లో నిర్మాణ పనులు పరిశీలన

స్విమ్స్ ఆస్పత్రి ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న వివిధ విభాగాలకు సంబంధించిన భవనాలను టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు బుధవారం పరిశీలించారు. నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టాలని అధికారులకు సూచించారు. పెండింగ్ పనులు, డిజైన్లు, వైద్య పరికరాలు, సిబ్బంది తదితర అంశాలను నిర్ణీత సమయానికి పూర్తి చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. అంతకుముందు స్విమ్స్ ఆస్పత్రి పనుల పురోగతిపై పరిపాలనా భవనంలో ఈవో శ్యామలరావుతో కలిసి సమీక్ష నిర్వహించారు. స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వి కుమార్, టిటిడి ఇంజినీరింగ్ అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

రుయా అంతర్గత రోడ్లు తారు రోడ్లుగా...

రుయా ఆస్పత్రిలోని అంతర్గత రోడ్లను తారు రోడ్లుగా మారుస్తున్నారు. కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు బిటి రోడ్లు వేస్తున్నట్లు తుడా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రవీంద్ర తెలిపారు. తుడా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రవీంద్ర, రుయా ఆర్ఎంఒ డాక్టర్ హరికృష్ణ పర్యవేక్షణలో పనులు సాగుతున్నాయి.

చంద్రగిరి కోటను సందర్శించిన అయ్యన్నపాత్రుడు

ప్రజాశక్తి - రామచంద్రాపురం(చంద్రగిరి)

చంద్రగిరి కోటను అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు బుధవారం సందర్శించారు. సెప్టెంబర్ 14, 15 తేదీల్లో తిరుపతి నగరంలో జాతీయ స్థాయి మహిళా సాధికారత కమిటీ సమావేశాలు జరగనున్నాయి. దేశంలోని అన్ని రాష్ట్రాల అసెంబ్లీ మహిళా సాధికారత కమిటీ సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, పార్లమెంట్ స్పీకర్, రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, ఇతర ప్రముఖులు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో చారిత్రాత్మక కట్టమైన చంద్రగిరి కోటను సభ్యులు సందర్శించనున్నారు. ఈ సమావేశాల ఏర్పాట్లపై తిరుపతికి విచ్చేసిన అయ్యన్నపాత్రుడు తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డితో కలిసి చంద్రగిరి కోటను సందర్శించారు. చంద్రగిరికోట ప్రాశస్త్యాన్ని, విశేషాలను వివరించారు. కమిటీ సభ్యులకు చంద్రగిరి కోటలో మ్యూజికల్ లైట్స్ షో ఏర్పాటు చేస్తామని, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వారికి పసందైన విందును ఏర్పాటు చేస్తామన్నారు. దేశం నలుమూలల నుంచి వచ్చే అతిథుల కోసం ఆంధ్ర ఆతిథ్యం అదిరిపోవాలని స్పీకర్ సూచించారు. తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డిని అయ్యన్నపాత్రుడు అభినందించారు. తుడా పరిధిలోని తొమ్మిది నియోజకవర్గాల్లోని 700 పైగా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు తుడా అప్రూవల్స్ అనుమతులు, అక్రమ లేఔట్లు, అక్రమ భవన నిర్మాణాల గుర్తింపు తదితర అంశాలపై శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ప్రత్యేకంగా అభినందించారు.

శ్రీవారి సేవలో అయ్యన్నపాత్రుడు

తిరుమల : శ్రీవారిని అయ్యన్నపాత్రుడు బుధవారం ఉదయం విఐపి సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి మొక్కులు చెల్లించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. తీర్థప్రసాదాలు అందజేసి, శ్రీవారి శేషవస్త్రంతో సత్కరించారు. ఆలయం లోపల మీడియాతో



మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం నష్టపోయిన రాష్ట్రం ఇపుడిపుడే అభివృద్ధివైపు అడుగులు వేస్తోందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించే శక్తిని సిఎం చంద్రబాబుకు ఇవ్వాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. బుధవారం ఉదయం వీఐపీ విరామ సమయంలో ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డ్రమ్స్ శివమణి, సినీ నిర్మాత సునీల్, తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ జనరల్ సెక్రటరీ శ్రీధర్ కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కర్ణాటక ప్రతిపక్ష నేత అశోక్ సైతం శ్రీవారిని దర్శించుకున్నారు.



డ్రమ్స్ శివమణి



నిర్మల్ ప్రసాద్



పి.బుజ్జి



ఎస్.మురళి

తోపుడుబండ్ల వ్యాపారుల నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్ష కార్యదర్శులుగా ప్రసాద్, పి.బుజ్జి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తోపుడుబండ్ల వ్యాపారుల నూతన కమిటి బుధవారం ఎన్నికయ్యింది. నగర ఏడో మహాసభ బుధవారం సిఐటియు కార్యాలయంలో జరిగింది. సిఐటియు నగర అధ్యక్షులు టి.సుబ్రమణ్యం జెండాను ఆవిష్కరించారు. ప్రతినిధుల సభకు నగర అధ్యక్ష కార్యదర్శులు టి.సుబ్రమణ్యం, ఎన్.మాధవ్ పరిశీలకులుగా వ్యవహరించారు. తోపుడుబండ్ల వ్యాపారులకు రక్షణ కల్పించాలని, ప్రతి ఒక్కరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పిటీ కేసులు పూర్తిగా రద్దు చేయాలని, అక్రమ గేటు వసూళ్లు రద్దు చేయాలని తీర్మానించారు. సంఘానికి గౌరవాధ్యక్షులుగా కె.వేణుగోపాల్, నూతన అధ్యక్షులుగా నిర్మల్ ప్రసాద్, నూతన ప్రధాన కార్యదర్శిగా పి.బుజ్జి, కోశాధికారిగా మురళి, ఉపాధ్యక్షులుగా రామాంజులు, వెంకటేష్, సూరి, రియాజ్, మునిరత్నం, రాజ్‌కుమార్, సహాయ కార్యదర్శులుగా దాము, శోభ, వెన్నెల, పార్కు సెంటర్ శ్రీనివాసులు, ఈశ్వర్, సురేష్‌లను ఎన్నుకున్నారు.

కువైట్‌కు అంతర్జాతీయ విమాన సర్వీసులు నడపాలి : ఎంపి

తిరుపతి టౌన్ : తిరుపతి విమానాశ్రయం నుండి కువైట్‌కు అంతర్జాతీయ విమాన సర్వీసులు ప్రారంభానికి సంబంధించి ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సీఈఓ అలోక్ సింగ్ తో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా, తిరుపతి విమానాశ్రయం యొక్క వ్యూహాత్మక ప్రాధాన్యతను, అలాగే రాయలసీమ ప్రాంతం నుండి గల్ఫ్ దేశాలలో వలస కార్మికులు ఎక్కువగా ఉండటం గురించి ఆయనకి వివరించారు. తిరుపతి నుండి నేరుగా కువైట్‌కి వెళ్లే విమానం నడిపితే గల్ఫ్ వలసదారులకు ఎంతో ఉపశమనం లభిస్తుందని, దీనివల్ల ప్రయాణ సమయం, ఖర్చు తగ్గుతాయని ఆయనకి విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం సమర్పించారు. ఈ విజ్ఞప్తికి అలోక్ సింగ్ సానుకూలంగా స్పందించారని ఎంపీ తెలిపారు.

'సమాచార హక్కు చట్టం'పై అవగాహన సదస్సు

ప్రజాశక్తి రామచంద్రపురం (తిరుపతి రూరల్)

సమాచార హక్కు చట్టం 2005 పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని, ఆర్టిఐ యాక్ట్ 2005 మేరకు సమాచారం కోరిన దరఖాస్తుదారులకు సమాచారం ఇవ్వాలని డిపిఎం షణ్ముగం అన్నారు. తిరుపతిలోని యూత్ హాస్టల్ లో ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకతి వ్యవసాయం విభాగం ఆధ్వర్యంలో బుధవారం సమాచర హక్కు చట్టం- 2005 పైన మహిళా సంఘం సభ్యులు, మహిళలకు, రైతులకు ప్రకతి వ్యవసాయ సిబ్బందికి అవగాహన సదస్సు జరిగింది. ప్రకతి వ్యవసాయ విభాగం లో ఉన్నటువంటి ఎలాంటి సమాచారం అయినా తెలుసుకోవాలి అనుకున్న వారు సమాచార హక్కు చట్టం - 2005 నిబంధనల ప్రకారం వారు చలానా కట్టి తగు సమాచార నిమిత్తం అప్లికేషన్ దాఖల చేసుకున్న వారికి 30 రోజులలోపు వారికి కావాల్సిన సమాచారాన్ని వారికి పోస్ట్ ద్వారా గాని లేదా సంబంధిత డాక్యుమెంట్స్ ద్వారా గాని సమాచారం అందించడం జరుగుతుందని ప్రకతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఏ .షణ్ముగం వివరించారు. ఈ సమాచార హక్కు చట్టం - 2005 ప్రకారం ఎలాంటి సమాచారం అయినా సంబంధిత డిపార్ట్మెంట్స్ లలో చలనా కట్టి మనకు కావలసిన సమాచారాన్ని 30 రోజుల లోపు తెలుసుకోవచ్చు అని ఈ చట్టం ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిపిఎం పట్టాభి రెడ్డి పాల్గొన్నారు.



'హరిహర వీరమల్లు' సక్సెస్ కావాలంటూ అన్నదానం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ హరిహర వీరమల్లు సినిమా సక్సెస్ కావాలంటూ జనసేన పార్టీ శ్రేణులు బుధవారం ఉదయం గ్రూప్స్ థియేటర్ వద్ద అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేదలకు ఆహారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయ్యాక విడుదల అవుతున్న తొలి చిత్రం హరిహర వీరమల్లని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. బుధవారం రాత్రి ప్రీమియర్ షో తో హరిహర వీరమల్లు థియేటర్స్ లో ప్రదర్శన మొదలవుతుందని ఆయన తెలిపారు. గురువారం నుంచి ప్రపంచవ్యాప్తంగా హరిహర వీరమల్లు థియేటర్స్ లో విడుదల అవుతుందని ఆయన చెప్పారు. హరిహర వీరమల్లు భారీ సక్సెస్ సాధించడం ఖాయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజా రెడ్డి, ఆకేపాటి సుభాషిణి, సానే శ్రీనివాస్ రాయల్ పాల్గొన్నారు.

సమస్యలపై సభ్యుల గళం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి శ్రీకాళహస్తి మండల పరిషత్ కార్యాలయ సమావేశపు మందిరంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీపీ సంపూర్ణమ్మ అధ్యక్షత వహించారు. మండలంలో సమస్యలపై సభ్యులు గళమెత్తారు. ఉపాధి హామీలో అదనపు పని దినాలు కల్పించాలని పలువురు ఎంపీడీవోను కోరారు. తాగునీరు, పారిశుధ్యంపై అధికారులు దష్టి సారించాలని సూచించారు. తమకు గౌరవ వేతనం ఇవ్వాలని ఎంపీపీ సంపూర్ణమ్మ ఎంపీడీవోకు ప్రతిపాదించారు. ఎంపీడీవో నాగపద్మజ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

25, 26 తేదీల్లో టిటిడి జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లు

ప్రజాశక్తి - తిరుపతి సిటి టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాల, శ్రీ పద్మావతి జూనియర్ కళాశాలల్లో 2025-26 విద్యా సంవత్సరం ప్రవేశానికి జూలై 25, 26వ తేదీలలో ఉదయం 8 గంటలకు ఆయా కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్టు టీటీడీ చీఫ్ పిఆర్ఓ డాక్టర్ టి రవి ఒక ప్రకటనలో తెలిపారు. టీటీడీలో విధులు నిర్వహిస్తున్న రెగ్యులర్ ఉద్యోగుల పిల్లలు, బాలమందిర్ పిల్లలు, సీటు వచ్చి వివిధ కారణాలతో మూడు విడతలలో కౌన్సెలింగ్‌కు హాజరు కానివారు, తిరుపతిలోని స్థానిక విద్యార్థి, విద్యార్థునులకు ప్రాధాన్యత ఉంటుంది. జూలై 25న 550 పైబడి మార్కులు వచ్చిన విద్యార్థులు, జూలై 26న 450 మార్కులు కంటే తక్కువ వచ్చిన విద్యార్థులు హాజరు కావచ్చు. కళాశాలలో మార్కుల ప్రాతిపదికన ప్రాధాన్యత ప్రకారం సీట్లు కేటాయిస్తారు.

సమస్యల పరిష్కారమే వ్యాపార లక్ష్యం !

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)వ్యాపారం కేవలం లాభాల కోసం కాదని, సమస్యలకు సరైన పరిష్కారాలు గుర్తించడమే లక్ష్యమని జాతీయ శిక్షకుడు డాక్టర్ ఎన్.బి. హర్షవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కారకంబాడి రోడ్డులోని శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల ఎంబీఏ విభాగం, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, ఇన్స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో వ్యాపార సంస్థల్లో ఎదురయ్యే సవాళ్లు, పరిష్కార మార్గాలపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో ముఖ్య వక్తగా పాల్గొన్నారు. విద్యార్థులకు పారిశ్రామిక, వ్యాపార సంస్థల నిర్వహణపై అవగాహన కల్పించారు. వ్యవస్థాపకులు సమస్యలను గుర్తించి, వాటికి వినూత్న పరిష్కారాల రూపకల్పన చేయాలన్నారు. వ్యాపార అభివద్ధి అంశాలపై తన అనుభవాన్ని పంచుకున్నారు. మార్కెట్ లోని శూన్యతను గుర్తించి వ్యూహాత్మక ఆలోచనలు, విలువల ఆధారిత సేవలపై దష్టి పెట్టాలన్నారు. ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఎం. నీరజ, సమన్వయ కర్త డాక్టర్ ఎస్. కలేషా మస్తాన్ వలి, డాక్టర్ ఎస్. గౌతమి, ఎం. నాగరాజ నాయుడు పాల్గొన్నారు.


తాగునీరు వృథా చేయొద్దు : కమిషనర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

నగరంలోని ప్రజలకు సరఫరా అయ్యే తాగునీటి పైపులైన్లు మరమ్మత్తులు చేసి నీరు వథా కాకుండా అరికట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలోని 45 వ వార్డులో ప్రజల నుండి వచ్చిన సమస్యలను కార్పొరేటర్ అనీష్ కుమార్, అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పలుచోట్ల తాగునీటి పైప్ లైన్లు పగిలి నీరు వథా అవుతోందని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఇంజినీరింగ్ అధికారులు వెంటనే స్పందించి మరమ్మత్తులు చేయించాలని అన్నారు. తాగునీటి తో మురుగునీరు కలవకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మురుగునీటి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. కొర్లగుంట ఆరోగ్య ఫార్మసీ వద్ద జరుగుతున్న డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులను పరిశీలించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ ఆఫీసర్ రవి, ఏసిపి మూర్తి, డిఈలు రమణ, శిల్ప, శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.







మీ కోసం.. మన 'సిపిఆర్'

ప్రజాశక్తి-తిరుపతి సిటి

సొంతింటి కలలు కంటున్న ఆశవహుల లక్ష్యాన్ని నెరవేర్చేలా నాణ్యమైన గృహ నిర్మాణాలు చేపట్టడం సిపిఆర్ కన్స్‌ట్రక్షన్‌కే సాధ్యమని ఆ సంస్థ అధినేతలు కెవి.చలపతిరెడ్డి, కాశి విశ్వనాథ్‌రెడ్డి, తెలిపారు. తిరుపతిలో నూతనంగా నిర్మిస్తున్న మంగళ ప్రాజెక్టు వద్ద వారు 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ దినదినాభివృద్ధి చెందుతూ మహానగరంగా వెలుగొందుతున్న ఆధ్యాత్మిక కేంద్రం తిరుపతి. ఓ పక్క విద్యాకేంద్రంగా, మరోపక్క వ్యాపార కేంద్రంగానూ విరాజిల్లుతుంది. అలాంటి ప్రసిద్ధిగాంచిన ప్రదేశంలో తిరుపతి-కరకంబాడి ప్రధాన రహదారిలోని మంగళంవద్ద సిపిఆర్ కన్స్‌ట్రక్షన్ నూతన మంగళ ప్రాజెక్టుతో అధునాతన నిర్మాణం చేపట్టామన్నారు. మంగళం సమీపంలో అహ్లాదకర వాతావరణంలో సిపిఆర్ మంగళ టు బెడ్ రూమ్ ఫ్లాట్స్ నిర్మాణం ఫిబ్రవరి 10వ తేది ప్రారంభించామని తెలిపారు. 2 ఎకరాలు స్థలంలో శుద్ధ మంచినీటి సౌకర్యం, అత్యంత భద్రత,



100 శాతం వాస్తు, పచ్చదనం ఉట్టిపడే వాతావరణం, 24 గంటలు సెక్యూరిటీ సర్వీసు, నిరంతరం సిసిటివి నిఘా, సోలర్ ఫెన్సింగ్‌తో జిప్లస్5 అంతస్తులతో నిర్మిస్తున్నామన్నారు. ఇందులో డబుల్ బెడ్ రూమ్, త్రిబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్‌లతో పాటు క్రికెట్ నెట్, ఓ వెల్ డిజిగ్నేడ్ లాండ్‌స్కోప్, వాకింగ్, జాగింగ్ ట్రాక్, మాడరన్ లీవింగ్ స్పేస్, మల్టీపర్పస్ కోర్టు, పిల్లల కోసం ఆటస్థలం, పుష్కలంగా ల్యాండ్‌స్కేపింగ్, ఎల్డర్స్ సీటింగ్, అవుట్‌డోర్ సీటింగ్, మరెన్నో అత్యాధునిక సౌకర్యాలతో సరికొత్త పద్ధతిలో, ఆహ్లాదకరమైన వాతావరణంలో, విశాలవంతమైన ప్రాంతంలో అందర్ని మెప్పించేలా, ఆకర్షణీయమైన గృహాలను నిర్మిస్తున్నామన్నారు. అందరికి అందుబాటు ధరల్లో, మధ్యతరగతి ప్రజలకు మరింత చేరువలో ఉన్న ఈ ప్రాజెక్టును ఆసక్తిగల ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.


నాణ్యమైన గృహ నిర్మాణాలు 'మంగళ' ప్రాజెక్టులో

వివరాలకు 9492013322/ 66/88 ఫోన్ నెంబర్లను సంప్రదించాలి.

సత్యవేడు టిడిపిలో 'ముసలం'

ప్రజాశక్తి - పిచ్చాటూరు

సత్యవేడు టిడిపి కంచుకోట.. అయితే ప్రస్తుతం టిడిపిలో ముసలం చోటు చేసుకుంది. ఒకే పార్టీలో కుట్రలు కుతంత్రాలతో గ్రూపులుగా చెక్కముక్కలయ్యాయి. 2019లో వైసిపి నుండి పోటీచేసిన ప్రస్తుత ఎంఎల్ఎ కోనేటి ఆదిమూలం దాదాపు 38వేల ఓట్ల మెజార్టీతో టిడిపి అభ్యర్థి జడ్డా రాజశేఖర్‌పై గెలుపొందారు. తరువాత విభిన్న కారణాలతో వైసిపిని వ్యతిరేకించి 2024లో టిడిపిలో చేరారు. అధినేత చంద్రబాబు సైతం మాజీ ఎంఎల్ఎ హేమలత కుమార్తె హెలెన్‌ను కాదని ఆదిమూలంకే సీటు కేటాయించారు. అధినేత సైతం ఆదిమూలంను గెలిపించుకోవాలని స్వయంగా ప్రచారం నిర్వహించారు. ఏమైతేనేం స్వల్ప మెజార్టీ దక్కించుకుని రెండోసారి ఎంఎల్ఎ అయ్యారు. వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి నూకతోటి రాజేష్‌ను ఓడించారు. అయితే ఆదిమూలం వ్యతిరేక వర్గమంతా ఏకమయ్యారు. ఆదిమూలంపై ఓ మహిళ లైంగిక అభియోగాలు మోపడంతో అధిష్టానం అతనిని సస్పెండ్ చేసింది. అనంతర రాజకీయ పరిణామాలతో కేసుల నుంచి బయటపడ్డారు. అయితే సస్పెన్షన్ ఇప్పటికీ కొనసాగుతుండటం గమనార్హం. అయితే అభియోగాలు మోపిన మహిళకు అండగా ఉంటామన్న సిగ్నల్ పార్టీ ఇచ్చినా, స్థానిక పార్టీ వారు మాత్రం ఆమెను దూరం పెట్టినట్లు సమాచారం. ఆమె స్థానంలో నారాయణవనం



ఎంఎల్ఎ ఆదిమూలం ఇలాకాలో సభలు, సమావేశాల్లో వ్యతిరేక గ్రూపు

మండలానికి చెందిన ఓ మహిళపేరును నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలిగా ప్రతిపాదనను అధిష్టానానికి పంపినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఇద్దరు పరిశీలకులు వచ్చి వెళ్లడం, వచ్చిన కొత్త కోఆర్డినేటర్‌ఈ పరిస్థితులపై దృష్టి పెట్టకపోవడం, మొన్నటికి మొన్న ఎంఎల్ఎ సొంత ఇలాకాలో టిడిపి జిల్లానేతలు, మాజీ మంత్రి పర్యటించారు. అయితే ఈ పర్యటనలో ఎంఎల్ఎ లేకపోవడం గమనార్హం. ఆదిమూలం వ్యతిరేక వర్గం బల ప్రదర్శనగానే ఈ పర్యటన సాగింది. ఇటీవల నారాయణవనంలో పనబాక లక్ష్మి, నరసింహయాదవ్, కూరపాటి శంకర్‌రెడ్డి పర్యటనలోనూ పార్టీ ఆదేశాలు పాటించకుండా తనకు వ్యతిరేక వర్గంతో సభ పెట్టడంపై ఎంఎల్ఎ తీవ్రస్థాయిలో స్పందించారు. తాను ప్రజల ఓట్లతో గెలిచానని, తనపై కావాలనే కుట్రలు చేస్తున్నారని ఎంఎల్ఎ మండిపడ్డారు. ఎన్నికల్లో యాతాటి రమేష్ వద్ద డబ్బులు తీసుకుని పార్టీకి వెన్నుపోటు పొడిచిన వారిపై, తీసుకున్న డబ్బులు తిరిగి ఇప్పించాలని కోరుతూ సన్నిహితులు పోలీసు స్టేషన్‌లో కేసులు పెట్టారని, ఆ జాబితా అంతా తన దగ్గర ఉందని, త్వరలోనే అధినేతకు సమర్పిస్తానని ఆదిమూలం చెప్పారు. ఏదిఏమైనా సత్యవేడు టిడిపిలో గందరగోళ పరిస్థితి నెలకొంది.

బ్యాంక్ ఖాతాను ఎన్‌పిసిఐ చేసుకోవాలి: ఏవో



ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం సొమ్ము పొందాలనుకున్న రైతు లు బ్యాంకు ఖాతాకు జమ కావాలంటే ఎన్‌పిసిఐ లింకు చేసుకోవడంతో పాటు ఆధార్ అప్‌డేట్ తప్పని సరిగా చేసు కోవాలని బుచ్చి నాయుడు కండ్రిగ మండల వ్యవసాయ అధికారి షణ్ముగం కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఇంకా ఎన్‌పిసిఐ , ఆధార్ అప్‌డేట్ కాని రైతులు 55 మంది ఉన్నారని వారు వెంటనే ఈ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని లేదంటే సొమ్ము జమ అయ్యే ప్రసక్తే లేదన్నారు.

సత్యవేడు: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం సొమ్ము రైతుల బ్యాంకు ఖాతాకు జమ కావాలంటే ఎన్‌పిసీఐ లింకు చేసుకోవడంతో పాటు ఆధార్ అప్డేట్ తప్పనిసరిగా చేసుకోవాలని తిరుపతి జిల్లా సత్యవేడు మండల వ్యవసాయ అధికారి మురళి కోరారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇంకా కొంత రైతులు ఎన్‌పిసిటి లింకు చేసుకోలేదన్నారు. మండలంలో ఇంకా ఎన్‌పీసీఐ, ఆధార్ అప్డేట్ లేని రైతులు 55 మంది వున్నారని, ఇందులో ఎన్పీసీఐ 34 మంది, ఆధార్ అప్డేట్ 21 మంది రైతులు ఉన్నట్లు తమకు అందిఆయన వివరించారు. ఆధార్ అప్‌డేట్ చేయాలని సూచించారు.

కుట్రతోనే మిథున్ రెడ్డి అరెస్ట్ : వైసిపి

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్టు అప్రజాస్వామికం అని, రాజకీయ కక్షతోనే అరెస్టు చేశారని అన్యాయమని చిత్తూరు జిల్లా వైసీపీ సోషల్ మీడియా అధ్యక్షుడు వేలూరు రాకేష్ ఖండించారు. ఈ రకమైన చర్యలతో వైసిపి శ్రేణులను భయ భ్రాంతులకు గురిచేసి నిర్వీర్యం చేయాలను కుంటున్నారన్నారు. కోర్టు అనుమతించిన ఆరోగ్య పరమైన అవసరాలు, మౌలిక వసతులు కల్పించకుండా కక్షసాధింపు ధోరణితో అధికారులు వ్యవహరిస్తుండటం తగదన్నారు.



సామకోటి సహదేవ రెడ్డి

చిన్నగొట్టిగల్లు: పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబంపై కక్ష సాధింపులో భాగంగా ఎంపీ వెంకట మిథున్ రెడ్డిని అరెస్టు చేయడం అన్యాయమని, రాజకీయ కక్ష సాధింపు చర్య అని మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సామకోటి సహదేవ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇది ముమ్మాటికీ రాజకీయ కక్ష సాధింపు చర్యే అన్నారు. ఇటువంటి కేసులకు పెద్దిరెడ్డి కుటుంబం భయపడదన్నారు. రాజంపేట పార్లమెంటు పరిధిలో వైసిపి ప్రతి కార్యకర్త, నాయకుడు పెద్దిరెడ్డి కుటుంబానికి అండగా ఉంటారని తెలిపారు.

పార్వతమ్మకు పలువురి నివాళి



నివాళులర్పిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-తొట్టంబేడు: మండ లం లోని పొయ్య పంచాయతీ హరిజన వాడలో నివసిస్తున్న కె పార్వతమ్మ మంగళ వారం విద్యుత్ ఘాతానికి గురై మృతి చెంద రు. విషయం తెలుసుకున్న వైసిపి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి వాసుదేవ నాయుడు, వైసిపి మండల అధ్యక్షులు కోగిల సుబ్రహ్మణ్యం ఆమె భౌతిక కాయాన్ని బుధవారం సందర్శించి పూలమాలవేసి నివాళు లు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఆయన వెంట కార్యకర్తలు ఉన్నారు.

కొండాపురంలో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-వాకాడు: రైతులు యూరియా వాడకాన్ని తగ్గించాలని వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం నాగార్జునసాగర్ అన్నారు. మండలంలోని కొండాపురంలో బుధవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ అధికారిణి దీపా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాల కులు నాగార్జునసాగర్ వాకాడు-1 సచివాలయంలో యూరియా నాణ్యతను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ ఈ పంట నమోదును రైతులు సద్వినియోగం చేసుకోవాలని, పచ్చి రొట్ట విత్తనాల ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. గ్రామ వ్యవసాయ సంచాలకులు రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సహాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పలు సమస్యలపై చర్చ

ప్రజాశక్తి - గూడూరుటౌన్: గూడూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గురవయ్య ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సాధారణ సమావేశంలో పలు సమస్యలపై చర్చించారు. ఈ సమావేశానికి పలు శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు హాజ రయ్యా రు. ఈ సందర్భంగా ఎంపీపీ గురవయ్య మాట్లాడుతూ గ్రామా ల్లో మౌలిక వసతుల కల్పనకు అధికారులు కృషి చేయా లన్నారు. గ్రామాల్లో సమస్యలు పరిష్కారానికి చొరవ చూపా లన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఊటుకూరు యామిని , వైస్ ఎంపీపీ మానం ఇంద్రాణి , డిప్యూటీ ఎంపీడీవో మోహన్ , పలు శాఖల అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

రేపు ఉచిత కేన్సర్ స్క్రీనింగ్

ప్రజాశక్తి - ఏర్పేడు: పాపా నాయుడు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఈ నెల 25వ తేదీ టీటీడీ ఆధ్వర్యంలో కేన్సర్ స్క్రీనింగ్ నిర్వహణకు పింక్ బస్సు రానుంది. ఈ సందర్భంగా ఎలాంటి అనుమానిత లక్షణాలు ఉన్న వారైనా ఉచితంగా పరీక్ష చేయించు కోవచ్చని మహిళలు, పీహెచ్‌సీ స్టాఫ్ కలెక్షన్ చేస్తామన్నారు. పరిధిలోని రూపాయల వరకు పరీక్షలు ఉచితంగా చేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజలకు పాపానాయుడు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం నాగరాజు సూచించారు.

కూటమి పాలనలోనే అభివృద్ధి: టిడిపి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: టిడిపి కూటమి పరిపాలన తోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగుతున్నాయని పుత్తూరు రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు ఆరవ బాలాజీ, ప్రధాన కార్యదర్శి హేమంత్ పేర్కొన్నారు. పుత్తూరు రూరల్ క్లస్టర్ ఇన్‌ఛార్జి గంజి మాధవయ్య ఆధ్వర్యంలో బుధవారం పుత్తూరు రూరల్ మండలం కేవీబీ పురం గ్రామ పంచాయతీలోని 94 , 95 బూత్‌లలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ మంగళం సింగిల్ విండో చైర్మన్ ఎస్ మోహన్ రాజు, యూనిట్ ఇన్‌ఛార్జ్ వెంకటరమణ, బూత్ ఇన్‌ఛార్జ్ సుబ్రహ్మణ్యం, టీడీపీ నాయకులు మునేష్, అయ్యప్ప, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

ప్రజాశక్తి -రామచంద్రపురం (తిరుపతి రూరల్): సమాచార హక్కు చట్టం 2005 పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించు కోవాలని, ఆర్టిఐ యాక్ట్ మేరకు సమాచారం కోరిన దరఖాస్తు దారులకు సమాచారం ఇవ్వాలని డిపిఎం షణ్ముగం అన్నారు. తిరుపతిలోని యూత్ హాస్టల్ లో ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో బుధవారం సమాచార హక్కు చట్టం పై మాస్టర్ సంఘం సభ్యులు, మహిళలు, రైతులకు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఏ షణ్ముగం, అడిషనల్ డిపిఎం పట్టాభి రెడ్డి, మహిళా సంఘాల సభ్యులు మహిళలు, రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్లై ఓవర్‌పై రావి మొక్కలు

- వదిలేస్తే ప్లై ఓవర్‌కే ప్రమాదం
- స్పందించని అధికారులు
- స్థానికుల భయాందోళన

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: 'మొక్కే కదా అని వదిలేస్తే ప్లై ఓవర్ బ్రిడ్జిని కూల్చేస్తుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వీటిని పట్టించుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పుత్తూ రు పట్టణంలోని ప్లై ఓవర్ బ్రిడ్జి గోడలపై రావి, పిచ్చి మొక్కలు ఇష్టాను సారం పెరిగిపోయాయి. ఈ బ్రిడ్జి దీపాలతో సహా దాదాపు 12 సంవత్సరాలు తరు వాత బ్రిడ్జి నిర్వహణతో తమకు సంబంధం లేదని అటు ఆర్అండ్‌బి శాఖ పట్టించు కోవడం లేదు. మరో పక్క మున్సిపల్ శాఖ అయినా ముందుకు వచ్చి నిర్వహణ బాధ్యతలు చేపట్టడం లేదు. ఈ రెండు శాఖలు పట్టించుకోకపోవడంతో, బ్రిడ్జి గోడలపై పిచ్చి మొక్కలు పెరిగి రోడ్డు మీదికి వస్తున్నాయి. వీటిని ఇలాగే వదిలేస్తే ప్లై ఓవర్ బ్రిడ్జినే కూల్చేస్తుందని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నరు. ఈ బ్రిడ్జిపై రోజూ వేలాది వాహనాలు రాక పోకలు సాగిస్తున్నాయి. పుత్తూరు పట్టణంలోని 600 మీటర్ల ప్లైఓవర్ బ్రిడ్జిపై సుమారు 150 రావి పిచ్చి మొక్కలు పెరుగుతు న్నాయి. సంబంధిత అధికారులు బ్రిడ్జికి ఇరు వైపులా ఉన్న పిచ్చి మొక్కలు తొలగించ డానికి చర్యలు తీసుకుని బ్రిడ్జిని పరిరక్షిం చాలని స్థానికులు కోరుతున్నారు.



ప్లై ఓవర్ గోడలపై వ్యాపిస్తున్న రావి మొక్క

శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను బదిలీ చేయాలి

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల దీక్షలు



దీక్షలో పాల్గొన్న మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు

ప్రజాశక్తి - వెంకటగిరి టౌన్: పదేళ్లుగా నిబంధనలకు విరుద్ధంగా వెంకటగిరిలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న రామారావుని బదిలీ చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు బుధవారం 35వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు తిరుపతి జిల్లా అధ్యక్షులు వడ్డిపల్లి చెంగయ్య మాట్లాడుతూ రాజకీయ పలుకుబడి, ధన బలంతో నిబంధనలకు విరుద్ధంగా పదేళ్ల నుండి వెంకటగిరిలోనే తిష్ట వేసిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామారావుని వెంటనే బదిలీ చేయాలని కోరారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా అనర్హుడు అయిన రామారావుని కమిషనర్ వెంటనే జోక్యం చేసుకుని పారిశుధ్య విభాగం నుండి పక్కన పెట్టాలన్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని రామారావుని వెంటనే బదిలీ చేసి ఆగడాలు అరికట్టాలన్నారు. బదిలీ చేసేంతవరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు వెంకటగిరి మండలం అధ్యక్షులు ఏ మంజుల, మున్సిపల్ యూనియన్ నాయకులు పెంచలయ్య, ప్రసాద్, సుబ్రహ్మణ్యం, ఇలగనూరు శ్రీనివాసులు, శేఖర్, ఆర్ మణి, సుబ్బయ్య, కెవిపిఎస్ నాయకులు నారాయణ పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సంఖ్యను పెంచండి: పీడీ

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలో ఉపాధి హామీ పనుల కూలీల సంఖ్యను పెంచాలని పీడీ శ్రీనివాస ప్రసాద్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం పార్లపలిలో కొనసాగుతున్న ఉపాధి పనులు పరిశీలించారు. కూలీల హాజరు పరిశీలించి, వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 6 వేల మంది కూలీలు పనియాల్సి వుండగా 3,200 మంది కూలీలు మాత్రమే పనిచేస్తున్నారని తెలిపారు. కూలీల సంఖ్యను పెంచకపోతే ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్స్‌పై చర్యలు తప్పవని హెచ్చరించారు. కూలీలు నాలుగు గంటల పాటు పనిచేస్తే రూ.300లు వస్తుందని, ప్రతి గ్రామ పంచాయతీలో పండ్లతోటలు పెంపకం వైపు రైతులకు అవగాహన కల్పించి వారి నుంచి నేలాఖరులోపు దరఖాస్తులను స్వీకరించాలన్నారు. పనుల వద్ద తాగునీరు, ఫస్ట్ ఎయిడ్ కిడ్స్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. అనంతరం వర్మీ కంపోస్టు పిట్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎపీఓ దేవరి, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించాలి: ఎంఈవో

ప్రజాశక్తి- బుచ్చినాయుడుకండ్రిగ: మధ్యాహ్న భోజన పథకంలో మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు పెట్టాలని ఎంఈవో మునిసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను వారి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. బుచ్చినాయుడు కండ్రిగ ప్రాథమిక పాఠశాల, నిర్వాకోట జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం రుచి చూసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించా లన్నారు. మెనూ పాటించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

- దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వైనందయ్య వినతి



వినతిపత్రం అందిస్తున్న నందయ్య

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని. రూరల్ మండలం పరిధిలోని గిరిజన గ్రామాలకు మౌలిక వసతులు కల్పించాలని, గిరిజన గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా దళిత గిరిజన సంఘం కార్యదర్శి వై నందయ్య రాష్ట్ర ఎస్‌టి కమిషన్ చైర్మన్ డివిజి శంకర్ రావుకు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తిరుపతి జిల్లాలో గిరిజన కాలనీలలో తాగునీరు, వీధి దీపాలు, డ్రెయినేజీ, రోడ్లు, విద్యుత్ సౌకర్యాలు, ఇంటి స్థలాలు, భూ సమస్యలు, శ్మశాన సమస్యలు ఉన్నాయని, గిరిజనులకు ప్రభుత్వ భూములు పంచాలని, ఫారెస్ట్ భూములు కూడా సాగుచేసుకుంటున్నారన్నారు. పట్టాలు పంపిణీ చేయాలని, గిరిజన గ్రామాలలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ వినతిపత్రం అదించామన్నారు. స్పందించి సమస్యలు వెంటపే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు యన్ జయారామయ్య, యం వెంకటేశు, బి గోపాలయ్య పాల్గొన్నారు.

పిల్లల చదువులో తల్లిదండ్రులది కీలక పాత్ర

ప్రజాశక్తి-ఏర్పేడు: పిల్లల తల్లిదండ్రుల్లో విద్యపై ఆసక్తిని ప్రేరేపిస్తూ వారి పాత్ర కీలకమని పిల్లల భవిష్యత్తును మెరుగుపరిచే మార్గంలో విద్య ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ ఏర్పేడు మండలం, నాగంపల్లి సమీపంలోని ఎస్ఓఎస్ చిల్డ్రన్స్ విలేజ్‌లో విద్యార్థుల తల్లిదండ్రులకు బుధవారం అవగాహన ఏర్పాటు చేశారు. జేసిఐ సంస్థ నుండి డాక్టరు జి రమేష్ బాబు, ఆర్‌సికె రాజు ముఖ్య వక్తలుగా విచ్చేశారు. వారు మాట్లాడుతూ విద్య సామాజిక మార్పుకు ఆధారంగా పనిచేస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లల చదువును ప్రోత్సహించడం ద్వారా వారిని ఉన్నత స్థాయికి తీసుకెళవచ్చని స్పష్టం చేశారు. 120 మంది విద్యార్థుల తల్లులు బత్తినయ్య కాలనీ, ఊరందూరు ఎస్సీ కాలనీ, అక్కుర్తి ఎస్టి కాలనీ, పంగూరు, ఎల్లంపల్లి, అరుంధతి వాడ, అపభట్లపల్లి, చిన్నన్నపేట నుండి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ వి. సత్యనారాయణ, మునిరత్నం, వెంకటరమణ పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాను అడ్డుకుందాం..



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: మానవ అక్రమ రవాణాను అడ్డుకుందా మని ప్రగతి సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ రాజారెడ్డి పిలుపు నిచ్చారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం లో భాగంగా పురస్కరిం చుకుని స్థానిక రైల్వే స్టేషన్ లో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, ప్రగతి సంస్థ సంయుక్తంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మానవ అక్రమ రవాణా అనేది చాలా పెద్ద నేరమన్నారు. ఇది ఒక వ్యాపారంగా మారిందని వాపోయారు. అక్రమ రవాణా వల్ల ఎంతోమంది యువతీ యువకులు వారి జీవితాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైళ్లలో ఒక రాష్ట్రం నుండి ఇంకొక రాష్ట్రానికి ఏజెంట్ల ద్వారా వివిధ రకాల పనుల కోసం, ఇతర కార్యకలాపాల కోసం యువతి యువకులను తరలిస్తున్నారని చెప్పారు. రైళ్లలో అనుమానాస్పదంగా కనిపిస్తే టోల్ ఫ్రీ నెంబర్స్ 1098, 1800 1027 222 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ మాబు సుభాని, స్టేషన్ మాస్టర్ రమేష్ కుమార్ , ఏఎస్ఐ మునికృష్ణ, కానిస్టేబుల్ నారాయణ, ఏపీ యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చందమామల కోటయ్య పాల్గొన్నారు.

నూతన బస్ సర్వీస్ ప్రారంభం

ప్రజాశక్తి -రామచంద్రపురం (పాకాల): చంద్రగిరి నియోజకవర్గం పాకాల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో నూతన ఆర్టీసీ బస్సు సర్వీసును చిత్తూరు ఆర్ఎం రాము ఆదేశాల మేరకు పాకాల ఆర్టీసీ బస్టాండ్ కంట్రోలర్ రవిచంద్ర పూజ నిర్వహించి బుధవారం ప్రారంభించారు. అందరికీ స్వీట్లు పంచి పెట్టారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు కోరారు. ఈ సర్వీస్ బస్సు బెంగళూరు నుండి ఉదయం 11:45 కు బయలుదేరి పుంగనూరుకు మధ్యాహ్నం 03:45 చేరుకొని పాకాల'కు 05:45 చేరుకుంటుంది. ఇక్కడ నుండి తిరుపతికి 06:45 కు చేరుకుంటుంది. ఈ బస్సు సర్వీసు పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

నరాల సమస్యలపై అవగాహన కలిగి ఉండాలి

- ప్రముఖ న్యూరాలజిస్ట్ సంఘమిత్ర



వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : నరాల సమస్యలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని ప్రముఖ న్యూరాలజిస్ట్ జి సంఘమిత్ర పేర్కొ న్నారు. గూడూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్ నెల్లూ రు వారి సౌజన్యంతో గూడూరు ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల డాక్టర్ సిఆర్ రెడ్డి భవనంలో అయ్యల చంద్రమ్మ , భాస్కరరావు ఫంక్షన్ హాలులో ఉచిత మెగా మెడికల్ క్యాంపును క్లబ్ అధ్యక్షులు అక్కన రమణయ్య ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యూరాలజిస్ట్ జి సంఘమిత్ర మాట్లాడుతూ నరాల సమస్యలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని తెలిపారు. 35 సంవత్సరాలు పైబడిన వారు ఈ సమస్యతో బాధ పడుతున్నారని పేర్కొన్నారు. అనంతరం ప్రముఖ డయాబెటిక్ డాక్టర్ జగదీష్ మాట్లా డుతూ 60 శాతం మంది డయాబెటిక్‌తో బాధపడుతున్నారని ఆహార నియమాలు తప్పక పాటించా లని కోరారు. ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ మోహన్ సాయి రూప మాట్లాడుతూ ప్రతి మహిళ సంవత్సరానికి ఒకసారి అన్ని రకాల టెస్టులు తప్పక చేయించుకోవాలన్నారు. అనంతరం రోగులు అందరినీ పరీక్షించి, డయాబెటిక్ ఫుట్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి అన్ని విభాగాలలో ఉచిత మందులు కిమ్స్ హాస్పిటల్స్ సౌజన్యంతో అందించారు. క్యాంప్ చైర్మన్ లయన్ షేక్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ ప్రతి రెండు నెలలకు ఒకసారి పేదల కోసం ఇలాంటి మెడికల్ క్యాంప్స్ లయన్స్ క్లబ్ ద్వారా నిర్వహిస్తామని పేర్కొన్నారు. కిమ్స్ హాస్పిటల్ పిఆర్ఓ నవీన్ విజయకుమార్ మాట్లాడుతూ క్యాంపు విజయవంతమైందని 150 మందిని పరీక్షించి మందులు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ప్రముఖులు డాక్టర్ చంద్రహాస్, మధురమేటి రమణయ్య, మల్లెమాల మురళి రెడ్డి, బి సీనయ్య , సోమిశెట్టి చెంచురామయ్య, రూపేష్ రెడ్డి, ఆర్ రవిచంద్ర, వీరేంద్రనాథ్, అడ్వకేట్ రజనీకాంత్ రెడ్డి, డాక్టర్ సుగుణమ్మ, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, రోగులు, హాజరై పరీక్షలు చేయించుకుని ఉచిత మందులు స్వీకరించారు.

పీ4 తో పేదరిక నిర్మూలన: టిడిపి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : పీ 4తో పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని టిడిపి నాయకులు పేర్కొన్నారు. గూడూరు పట్టణం 20, 21వ వార్డు సచివాలయాలలో పీ 4 అవగాహన సదస్సులు సచివాలయాల అడ్మిన్‌లు జీవిత, ధనలక్ష్మీల అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న గూడూరు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అబ్దుల్ రహీం, గూడూరు పట్టణ ఉపాధ్యక్షుడు ఆరికట్ల మస్తాన్ నాయుడు లు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించాలని లక్ష్యంతో పీ 4 కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములై ప్రభుత్వానికి సహకరించి, పేదరికంలో ఉన్న కుటుంబాలను దత్తత తీసుకొని, వారు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందేందుకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. పేదరికంలో ఉన్న లబ్ధిదారులు తమ పేర్లు సచివాలయంలో నమోదు చేసుకోవాలని, సచివాలయం సిబ్బంది నిజమైన అర్హులను గుర్తించి జాబితాను తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పరమేశ్వర గౌడ్, శంకర్ నాయుడు, కేశవ్, శ్రీదేవి , సరస్వతమ్మ, పర్వీన్, ఛాంద్ బాషా, లక్ష్మణ్, అశోక్, కిషోర్, హరికృష్ణ,ముజఫర్, సచివాలయాల సిబ్బంది, ఆయా సచివాలయాల పరిధిలోని ప్రజలు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రూరల్ మండలం లోని పరమేశ్వర మంగళంకు సమీపంలోని శ్రీ దక్షిణ కాళీ వరాహి శక్తి పీఠంలో ఆడి నెల ఉత్సవాల సందర్భంగా గురువారం ఉదయం 8.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు వైద్య చికిత్స నిమిత్తం వచ్చే వారికి 40 మంది డాక్టర్లతో ఉచిత వైద్య శిబిరం, మందులు ఇస్తామని రానుపోను ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తామని శక్తిపీఠం చైర్మన్ మోహనమ్మ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య శిబిరానికి ఇచ్చేసేవారికి భోజన సౌకర్యం, రవాణా సౌకర్యంతో ఆటోలను ఏర్పాటు చేశామన్నారు. పుత్తూరు సమీప గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఆ వరాహి అనుగ్రహాన్ని పొందాలని వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ వెంకటేశ్వర్లు తెలిపారు.

గుడిమల్లం ఆలయంలో డిప్యూటీ స్పీకర్



గుడిమల్లం ఆలయంలో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు

ప్రజాశక్తి -ఏర్పేడు : ఏర్పేడు మండలం గుడిమల్లం పరశు రామేశ్వర స్వామి ఆలయాన్ని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణరాజు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తో కలిసి బుధవారం సందర్శించారు. ఈ నేపథ్యంలో రెండవ శతాబ్దం నాటి శిలా శాసనాలు చూసి, ఆలయ చరిత్రను అడిగి తెలుసుకున్నారు. ఆలయ చరిత్ర పుస్తకాలు చదివి వెంట తీసుకెళ్లారు. ఈవో కె రామచంద్రారెడ్డి ఆలయ మర్యాదలతో ప్రత్యేకంగా ఆహ్వానించి స్వామి, అమ్మవార్ల దర్శనం ఏర్పాటు చేశారు. శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు భార్గవి, , సిఐ శ్రీకాంత్ రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ బత్తల గిరి నాయుడు, మండల అధ్యక్షుడు పేరం నాగరాజు నాయుడు, రంగనేని చెంచయ్య నాయుడు, పేరం ధనంజయులనాయుడు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ప్రజాశక్తి - వరదయ్యపాలెం: ఇటీవల ఉపాధ్యాయ ఉద్యోగోన్నతులు , బదిలీలలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కారెపాకం నుండి ఉద్యోగోన్నతి పొందిన, బదిలీ అయిన ఉపాధ్యాయులకు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బదిలీపై వెళ్లిన పూర్వ ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా పూర్వ ప్రధానోపాధ్యాయులు మారయ్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో తనకు సంఘ సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఎస్ఎంసి చైర్మన్,ఇతరు ఉపాధ్యాయులు దుష్యంత్ రెడ్డి, ఏడుకొండలయ్య, వెంకటరమణ, పూడి. శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ

ప్రజాశక్తి- పెళ్లకూరు: పెళ్లకూరు మండలం లోని పెళ్లకూరు గ్రామంలో చాగనం భాస్కరరావు లలితమ్మ చారి టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక రంగా లలో శిక్షణ పొందిన వారికి బుధవారం



సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. వ్యవస్థాపకులు గౌరీ శంకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంకేతిక శిక్షణ , విజ్ఞాన కార్యక్రమంలో మహిళలకు కుట్టు మిషన్, బ్యూటిషన్ కోర్స్, డ్రైవింగ్ కోర్స్, మగ్గం వర్క్, కంప్యూటర్ శిక్షణ ఇచ్చి కుల, మత , భాష, ప్రాంతీయ భేదాలకు అతీతంగా మహిళలకు శిక్షణ ఇచ్చి జీవనోపాధి కల్పిస్తామని ప్రజలకు ఉపాధికి అనుకూలంగా వెళ్లేటట్లు శిక్షణ ఇవ్వడంలో వీరికి వీరే సాటి అని అక్కడ శిక్షణ పొందిన మహిళలు కొనియాడారు. ఈ శిక్షణా కేంద్రాలు నెల్లూరు, నాయుడుపేట, వెంకటగిరి, పెళ్లకూరు, కాళహస్తి, ఆత్మకూరు, తదితర ఎనిమిది చోట్ల నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కృష్ణ తెలిపారు.

నా బిడ్డ ప్రాణం కాపాడండి..

తల్లిదండ్రుల వేడుకోలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): నారాయణవనం మండలం నాగిలేరు గ్రామానికి చెందిన మురళికి క్యాన్సర్ వ్యాధి సోకిందని, దయగల దాతలు తన బిడ్డ ప్రాణాలు కాపాడుకోవడానికి ఆర్థిక సాయం చేయాలని బాధిత బాలుడి తల్లిదండ్రులు చెంగమ్మ, దేశయ్యలు వేడుకున్నారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో బుధవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మొదట బాలుడికి అనారోగ్యం వచ్చిందని ప్రాథమికంగా పరీక్షలు చేస్తే కేన్సరు ఉన్నట్టు నిర్ధారణ అయిందన్నారు. మెరుగైన చికిత్స కోసం స్విమ్స్ హాస్పిటల్ కు వెళితే వైద్యులు వెళ్లి మరిన్ని పరీక్షలు చేయించుకోవాలని చెప్పారని, ఇప్పటికే టెస్టులకు రూ.40 వేల రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యులు సూచించారన్నారు. బాలుడు పూర్తి ఆరోగ్యంగా అవ్వాలంటే రూ. 20 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలపడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో దాతలు సహాయం చేయా లని అర్థిస్తున్నామన్నారు. దాతలు ఫోన్ నెంబర్ 7780253548ను, బ్యాంకు ఖాతా సంఖ్య 071401000060434, ఐఎఫ్ఎస్సి కోడ్: ఐఓబిఏ 0000714కు ఆర్థిక సాయాన్ని అందించాలని కోరారు.

క్రైం న్యూస్

ఎర్రచందనం స్వాధీనం

- ఇద్దరు స్మగ్లర్ల అరెస్ట్ - లారీ స్వాధీనం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): శేషాచలం అడవుల నుండి అక్రమంగా తరలిస్తున్న ఎర్రచందనంను టాస్క్ ఫోర్స్ అధికారులు వాహన తనిఖీలలో గుర్తించి స్మగ్లర్లను అరెస్టు చేసి వాహనాలలో తరలిస్తున్న తొమ్మిది ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ అధికారులు బుధవారం తెలిపారు. తిరుపతి -చిత్తూరు జాతీయ రహదారి పనపాకం సమీపంలోని మల్లవరం క్రాస్ వద్ద ఆర్ఎస్ఐ నరేష్ బృందం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా టాస్క్ ఫోర్స్ పోలీసులను చూసి ఒక లారీ అటుగా వచ్చి ఆగిపోయిందన్నారు. అందులో నుంచి ఇద్దరు వ్యక్తులు దిగి పారిపోవడానికి ప్రయత్నం చేయడంతో వారిని పట్టు కున్నామన్నారు. పట్టుబడిన ఇద్దరూ కర్ణాటక రాష్ట్రానికి చెందినవారుగా గుర్తించామన్నారు. అక్రమ రవాణాకు వినియోగించిన లారీని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ ఘటనపై తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రఫీ కేసుదర్యాప్తు చేస్తున్నారని అధికారులు తెలిపారు.

వరదయ్యపాలెం: ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న నిందితులను పోలీసులు బుధవారం పట్టుకున్నారు. స్థానిక ఎస్ఐ మల్లికార్జున్ కథనం మేరకు.. బుధవారం ఉదయం సుమారు 5.30 గంటలకు బస్సు స్టాండులో వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో అనుమానంగా ఉన్న రెండు వాహనాలను గుర్తించిన పోలీసులు తనిఖీ చేయగా 11ఎర్రచందనం దుంగలు కనిపించాయి. నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులు లంకా వినోద్, క్రిష్ణ, పెంచులయ్య , అనిల్ నా నుండి రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

పోలీసులకు నిందితుడి అప్పగింత

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: పట్టపగలే మహిళ మెడలో గొలుసు చోరీకి గురైన సంఘటన నగరంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు తిరుపతి రెడ్డి రెడ్డి కాలనీ, పూలరంగ క్వార్టర్సులో వుంటున్నాడు. కూలి పనులు చేసుకుంటున్న కమలమ్మ, మధ్యాహ్నం పనులు ముగించుకుని ఇంటికి వెళుతుండగా, ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోటకొమ్మల వీధి వద్ద వెనక నుండే వచ్చిన ఓ వ్యక్తి మహిళ మెడలో బంగారు గొలుసు లాక్కెళ్లారు. ఆమె గట్టిగా కేకలు వేసింది. కమలమ్మ కేకలు విన్న స్థానికులు నిందితుడిని చుట్టుపక్కల వెతికారు. సమీపంలోని మర్రిచెట్టు తొర్రలో దూరి దాక్కున్న చైన్ స్నాచర్‌ను పసిగట్టారు. నిందితుడిని స్థానికులు పట్టుకుని దేహశుద్ధి చేసి, కమలమ్మ నుంచి లాక్కున్న 26 గ్రాముల బంగారు చైన్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు విక్టరీ వైన్ షాప్ సమీపంలోనున్న జ్యూస్ సెంటర్ నిర్వహిస్తున్న కొంగనపల్లి హరి (21)గా స్థానికులు గుర్తించారు. నిందితుడిని స్థానికులు తిరుపతి ఈస్ట్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడిపై దాడి.. ఫిర్యాదు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : స్థానిక ఆసుపత్రి రోడ్డులో మంగళవారం రాత్రి ఓ యువకుడిపై దాడి చేశారని ఒకటో పట్టణ పోలీసులకు బాధితుడు బుధవారం ఫిర్యాదు చేశారు. ఒకటో పట్టణ ఎస్ఐ తిరుపతయ్య కథనం మేరకు... స్థానిక ఆసుపత్రి రోడ్డులోని ఓ పానీపూరి దుకాణం వద్ద పట్టణానికి చెందిన రాకేష్ అనే యువకుడు పానీపూరి తింటుండగా మనుబోలు మండలానికి చెందిన ఇద్దరు యువకు లు అదే పానీపూరీ బండి వద్ద ఉండగా రాకేష్ కు వారికి మధ్య వివాదం చెలరేగడంతో వారు రాకేష్ పై దాడి చేశారని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడన్నారు. దీంతో కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.


అత్తను హతమార్చిన అల్లుడు

భార్యను కాపురానికి పంపించలేదని ఆగ్రహం

ప్రజాశక్తి- నాయుడుపేట: భార్యను కాపురానికి పంపించలేదన్న ఆగ్రహంతో అల్లుడు తన అత్తను హతమార్చిన సంఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది. నిందితుడు బోడెద్దుల వెంకయ్య తన భార్యను కాపురానికి పంపలేదని అత్తపై అక్కసు పెంచుకున్నాడు. ఈ నేపథ్యంలో నాయుడుపేట మండలం అయ్యప్పరెడ్డిపాలెంకు చెందిన అత్త సగుటూరు చెంగమ్మను నిందితుడు హతమార్చాడు. మృతదేహాన్ని స్వర్ణముఖి నదిలో పూడ్చిపెట్టాడు. ఈ విషయం ఆలస్యంగా వెలుగు చూడడంతో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల దర్యాప్తులో వివరాలు తెలియాల్సి వుంది.

ఎస్వీయూ 'డి' మెస్ భోజనంలో వానపాము

యాజమాన్యంపై ఎస్ఎఫ్ఐ ఆగ్రహం



ప్రజాశక్తి- క్యాంపస్: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని డి మెస్‌లో పెడుతున్న భోజనంలో బుధవారం వానపాము వచ్చింది. విద్యార్థుల ప్రాణాలతో చెలగాట మాడుతున్న యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఎస్వియు యూనివర్సిటీ కార్యదర్శి కె వినోద్ కుమార్ కోరారు. బుధవారం ఆయన మాట్లా డుతూ డి మెస్ భోజనంలో వానపాము రావడం చూస్తుంటే యాజమాన్యం నిబంధనలు ఎలా ఉల్లంఘిస్తోందో అర్థమవుతుందన్నారు. యాజ మాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఇది విద్యార్థుల ఆరోగ్యానికి ప్రమాదకరమన్నారు.

బాధితుడుకి న్యాయం చేయాలి

- రాష్ట్ర ఎస్‌టి కమిషన్ ఛైర్మన్ డివిజి శంకర్ రావుకు వినతి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక మున్సిపాల్టీ పరిధిలోని కళ్యాణపురం గ్రామానికి చెందిన టి రాజయ్యకు చెందిన ఆటోను ఈ నెల 18వ తేదీ రాత్రి కాల్చివేశారని, అతనికి న్యాయం చేయాలని రాష్ట్ర ఎస్‌టి కమిషన్ ఛైర్మన్ డీవిజి శంకర్ రావును కలిసి వినతి పత్రం అందించారు. నిందితులను త్వరగా గుర్తించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఛైర్మన్ సమీక్షా సమావేశంలో ఈ విషయాన్ని ఎస్‌పి దృష్టికి తీసుకెళ్లి నిందితులను అరెస్ట్ చేయాలని కోరుతున్నామన్నారు. గిరిజనుల పట్ల ఇలాంటి చర్యలకు కారణమైన వారిని కఠినంగా శిక్ష పడేలా చేస్తానన్నారు. పోలీసులు కేసును తప్పుదారి పట్టిస్తే ఎస్‌టి కమిషన్ తీసుకోబోయే చర్యలకు వెనకాడబోమని హెచ్చరించారు. గిరిజన ప్రజలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉంటుందని, దాడులు, ఆస్తి నష్టం, వంటి చర్యలు తో పాటు ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కూడా నమోదుకు సిఫార్సు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టి కార్యదర్శి ఇరువురం చిరంజీవి, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణంలోని ద్రౌపదీదేవి సమేత ధర్మరాజుల దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ నెల 24 నుంచి ఆగస్టు 11 వరకు జరిగే ఈ పండుగలో ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రతి రోజూ సాయంత్రం పి స్వర్ణలత మహాభారతంలోని ప్రధాన ఘట్టాలను హరికథ రూపంలో భక్తులకు అందించనున్నారు.



సోమేశ్వరుని ఆలయంలో అన్నదానం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని త్యాగరాజ వీధిలోని శ్రీ మీనాక్షి దేవి సమేత సోమేశ్వరాలయంలో బుధవారం సందర్భంగా స్వామి అమ్మవారికి విశేష అలంకరణ, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అన్నదానం ఏర్పాటు చేశారు. భక్తులు స్వామి, అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు.

తిరుపతి నాయీ బ్రాహ్మణ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి నాయీ బ్రాహ్మణ నూతన కమిటీ ఎన్నిక మంగళవారం తిరుపతి యూత్ హాస్టల్లో నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కన్వీనర్ సిబ్యాల సుధాకర్ నేతృత్వంలో నిర్వహించామని నాయీ బ్రాహ్మణ సంఘం నాయకుడు తెలిపారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నూతన కమిటీ ఎన్నికలో అధ్యక్షులుగా ఎస్ జయకుమార్, కార్యదర్శిగా గల్లా దాము, కోశాధికారిగా ఉప్పలపాటి శివ మంచి మెజారిటీతో గెలుపొందారని ఎన్నికల అధికారులు ప్రకటించారన్నారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా రామ్ నారాయణ ఎన్నికయ్యారన్నారు. నాయీ బ్రాహ్మణ నూతన కమిటీకి కమల్, బజంత్రీ రవిచంద్ర, మరికొందరు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

అల్పాహారం పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : రి హేబిలిటేషన్ అండ్ ఎడ్యుకేషన్ ఫర్ డిసబుల్డ్(రెడ్) ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలోని 50 మందికి అల్పాహారం అందించారు. జ్యోత్స్న జన్మదినం సందర్భం గా వారి కుటుంబ సభ్యులు గూడూరు రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్, అధ్యక్షులు వ్యవహ రించారు. ఈ కార్యక్రమంలో రెడ్ సంస్థ సభ్యులు , శ్రీనివాస ఆచారి పాల్గొన్నారు.

రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఏర్పాటు

టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గౌనివారి శ్రీనివాసులు

ప్రజాశక్తి- శాంతిపురం: కూటమి ప్రభుత్వం సాధిస్తున్న విజయాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని మాజీ శాసనమండలి సభ్యులు, రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి గౌని వారి శ్రీనివాసులు అన్నారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు , విద్య శాఖ మంత్రి నారా లోకేష్ల కృషి ఫలితంగా వేల కోట్ల పెట్టుబడులతో పలు పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతున్నదన్నారు. తల్లికి వందనం కార్యక్రమాన్ని రికార్డు స్థాయిలో అమలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ, అమరావతి డిక్లరేషన్ను విడుదల చేశారన్నారు. 2030 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మార్చేందుకు అవసరమైన ప్రణాళికలను ప్రకటిస్తూ డిక్లరేషన్ రూపొందించారన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు: జెడ్‌పిటిసి

ప్రజాశక్తి -రామచంద్రపురం (పాకాల): అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేసి, పేద ప్రజల అభ్యున్నతికి అధికారులు కృషి చేయాలని జెడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి అన్నారు. పాకాల మండలం ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. గ్రామాలలో తాగునీటి సమస్య రాకుండా చూడాలని, వ్యవసాయానికి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. వెటర్నరీ అధికారులు మండలంలోని పాడి రైతులను గుర్తించి, గోకులాలు మంజూరు చేసి షెడ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం నూతన విద్యా విధానం ద్వారా మోడల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలను ప్రారంభించిందని పేర్కొన్నారు. విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణలో ఉపాధ్యాయులు విద్యార్థులకు కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా విద్య బోధన చేసి, పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించడానికి కృషి చేయాలి అన్నారు. మండలంలో పంచాయతీలలో పారిశుధ్య పనులు చేపట్టి, అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి సమస్య, విద్యుత్ , వీధిలైట్లు, డ్రైనేజ్, సమస్యలను త్వరగతన సమస్యను పరిష్కరించాలని అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శశిరేఖ, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.



మెగా జాబ్ మేళా ప్రారంభం

ప్రజాశక్తి - పిచ్చాటూరు: పిచ్చాటూరులోని ఎంకెటి మహల్‌లో బుధవారం నిర్వహించిన మెగా జాబ్‌మేళాను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో యువతను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు చదువుకున్న యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇలాంటి జాబ్ మేళాలతో పాటు రాష్ట్రానికి వివిధ పరిశ్రమలు వచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఈ అవకాశాన్ని చదువుకున్న యువతీ, యువకులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అనంతరం జాబ్ మేళాలో ఎంపికైన యువతీ, యువకులకు అపాయింట్మెంట్ ఆర్డర్ ను ఎమ్మెల్యే ఆదిమూలం చేతుల మీదుగా పంపిణీ చేశారు.

సీసీ రోడ్డు ప్రారంభం

పిచ్చాటూరు టీచర్స్ కాలనీలో నూతనంగా నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ రోడ్డును ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రారంభిం చారు. అనంతరం ఎస్సీ కాలనీ లో సుపరి పాలనలో ముందడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఇందులో భాగంగా ప్రజలకు కరపత్రా లను పంచుతూ ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన మంచిని ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ ఛైర్మన్ డి ఇళంగోవన్ రెడ్డి, ఎంపీడీఓ మహమ్మద్ రఫీ, ఎంఈఓ హేమమాలిని, టిడిపి సీనియర్ నాయకులు పద్మరాజు, వాసు రెడ్డి, శెల్వరాజ్, గోవింద స్వామి, బుజ్జి నాయుడు, సుమాంజలి, రవి రెడ్డి, సుబ్రమణ్యం ఏపీ స్కిల్ డెవలప్మెంట్ అధికారులు, వివిధ కంపెనీల ప్రతినిధులు, యువతీ, యువకులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

మహాసభలను జయప్రదం చేయండి

అఖిల భారత్ యాదవ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు ప్రకాష్ యాదవ్

ప్రజాశక్తి -దొరవారిసత్రం :

భారత సైన్యంలో ఆహీర్ రేంజిమెంట్ (యాదవ్ రెంజిమెంట్)ను పునరుద్ధరిం చాలని డిమాండ్ చేస్తూ భారతదేశం మొత్తం కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు రెజాంగ్‌లా కలశ యాత్ర ప్రారంభించిన అఖిల భారత్ యాదవ్ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మహాసభ జాతీయ కార్య నిర్వాహణ అధ్యక్షులు ప్రకాష్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం ఇచ్చాపురం నుంచి నిర్వహిస్తున్న కలశ యాత్రలో భాగంగా దొరవారిసత్రం మండలం కేంద్రం వద్ద జాతీయ రహదారిపై దొరవారిసత్రం బీసీ నాయకులు సకిలాల రమణయ్య యాదవ్ కలశ యాత్రలో పాల్గొన్న బిసి యాదవ్ నాయకులకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలశ ఆంధ్ర రాష్ట్ర యాదవ్ మహసభ కమిటీ సభ్యులు, ఆంధ్రరాష్ట్ర అధ్యక్షురాలు మహేశ్వరి యాదవ్, ఆంధ్రరాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నాగమల్లేశ్వరి యాదవ్, ఆంధ్రరాష్ట్ర జనరల్ సెక్రెటరీ మూర్తి యాదవ్, కార్య నిర్వహణ, తిరుపతి జోన్ అధ్యక్షులు డాక్టర్ మునస్వామి, కలశా యాత్ర కన్వీనర్ దత్తు యాదవ్, డాక్టర్ ఉమాపతి యాదవ్, పుష్పలత యాదవ్, కలశా యాత్ర దొరవారిసత్రం మండల నాయకులు పాల్గొన్నారు.



యాత్రలో పాల్గొన్న వారికి సన్మానిస్తున్న యాదవ నాయకులు

కళాకారుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు మండల పరిధిలోని విందూరు గ్రామానికి చెందిన డప్పు కళాకారుడు వినోద్ ఇటీవల రైలు ప్రమాదంలో కాలు కోల్పోవడంతో పండరి భజన కళాకారులు రూ.1.25 లక్షలు ఆర్థిక సహాయాన్ని బుధవారం అందించారు. కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. భవిష్యత్తులో వినోద్ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పండరి భజన కళాకారులు టీవీ కృష్ణ దాసు పెంచల దాసు పెంచల్ రెడ్డి, జి.ప్రభాకర్, పి.శ్రీకాంత్, లక్ష్మయ్య, యానదయ్య, మురళి, పెంచలయ్య, పలువురు కళాకారులు పాల్గొన్నారు.



ప్రజా సంక్షేమమే లక్ష్యం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -తొట్టంబేడు: ప్రతి ఒక్క కుటుంబాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడమే టిడిపి ప్రధాన లక్ష్యమని శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. మండలంలోని లింగమనాయుడు పల్లి పంచాయతీలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మొదటగా ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబం ఆనందంగా ఉన్నారన్నారు. అర్హులై ఉండి ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకపోతే తమ దృష్టికి తీసుకొని వస్తే సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రావిళ్ళ మునిరాజు నాయుడు, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం మెరుగు

వ్యవసాయ అధికారి షణ్ముగం

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: రైతు ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులతో మెరుగైన ఆరోగ్యం పొందవచ్చునని రైతు సాధికార సంస్థ అగ్రికల్చర్ అధికారి షణ్ముఖం పేర్కొన్నారు. మండలంలోని నీర్పాకోట గ్రామ పంచాయతీలోని మొసలమోహన్ రైతు ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులతో మెరుగైన ఆరోగ్యం పొందవచ్చని రైతు సాధికార సంస్థ అగ్రికల్చర్ అధికారి షణ్ముఖం తెలిపారు. ఎప్పటి నుంచో ప్రకృతి వ్యవసాయం ద్వారా కష్టించి పండిస్తున్న నించల మోహన్, పిఎండిఎస్ 200 కిట్లు రూపొందించారు. పిఎండిఎస్ లో 12 రకాల విత్తనాలను వేయడం వల్ల భూమిలో సత్తువ శాతం పెరుగుతుందన్నారు. మోహన్ వ్యవసాయంలో ప్రకృతికి ఉపయోగపడే ఎలాంటి కూరగాయలు, ఆకు కూరలు స్వయంగా పండించి గ్రీవెన్స్ రిలే హాల్స్ లో సప్లై చేస్తుంటాడు. ప్రతి రైతు మోహన్ అనుసరించి ప్రకృతి వ్యవసాయం చేసి పంటలు పండించాలని వారు కోరారు. రసాయన రహిత సేంద్రియ ఎరువులు పంటలకు, పండ్ల తోటలకు, పూల తోటలకు, కూరగాయ తోటలకు ఎరువుచేసి వర్మి కంపోస్ట్ ఎరువు వినియోగించడం వల్ల స్వచ్ఛమైన ఆహారమే దొరకడమే కాకుండా రసాయనిక ఎరువులకు పెట్టుబడి కూడా రైతులకు మిగులుతుందన్నారు. కంపోస్ట్ గుంతలను ఉపాధి హామీ ద్వారా తవ్వుకోవచ్చని సంచాలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం పట్టాభి రెడ్డి డిస్ట్రిక్ యాంకర్ రవిచంద్ర ప్రసాద్ ఏపీఎం మునియా పాల్గొన్నారు.

ఎస్‌టిల భూములకు బండి దారి ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-ఏర్పేడు: ఏర్పేడు మండలం మునలి పేడు గ్రామంలో ఎస్టి భూములకు బండి దారి ఏర్పాటు చేయాలని సిపిఐ నాయకులు కోరారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పేడు తహశీల్దారు ఎం భార్గవిని కలిసి వినతి పత్రం అందించారు. సిపిఐ శ్రీకాళహస్తి ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య మాట్లాడుతూ గిరిజనులు తమ భూములకు బండి దారి లేక చాలా ఏళ్ల నుండి ఇబ్బందులకు గురవుతున్నారని ఎమ్మార్వో స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.